# అంతర్జాతీయ స్థాయిలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు విజయ ఢంకా మోగించాలి

- జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ సాధించిన సింగరేణి రెస్క్యూ జట్లకు అభినందనలు
- సీఎండీ ఎన్.బలరామ్



7లో

ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 12-12-2025 | పేజీలు: 16

| ఆదిలాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ |
|---|---|---|---|
| 75.25 | 80.42 | 80.04 | 79.81 |

- 492 గ్రామ పంచాయతీ ఎన్నికలు
- గడ్డకట్టే చలిలోనూ ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు
- సమస్యాత్మక, మారుమూల పల్లెల్లో భారీ బందోబస్తు
- తొలివిడత పల్లెపోరు ప్రశాంతం



# పల్లె ఓటెత్తింది..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కీలక ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లోని 21 మండలాల్లో 492 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా హెమపాశాన్ని తలపించే రీతిలో గడ్డకట్టే చలిలో గజగజ వణుకుతూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం పది గంటల వరకు చలి తీవ్రత కారణంగా వృద్ధులు, మహిళలు ఆలస్యంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. ఉట్నూర్ ఏజెన్సీతో పాటు ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లో పోలీసుల పటిష్ఠ బందోబస్తు మధ్య పోలింగ్ జరిగింది. బ్యాలెట్ పద్ధతిన జరిగిన ఎన్నికల్లో సర్పంచు ఒకటి, వార్డు మెంబర్ స్థానానికి మరొకటి రెండు ఓట్లను వినియోగించుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్

# ఉపాధి కరువు!యువత జీవితం అంధకారం!

జిల్లా ప్రాంతంలో జీవనం సాగించే ప్రజలకు ఉదయాన్నే బొగ్గు ధూళితో మెలుకువతో, సాయంత్రానికి నిరుద్యోగ యువత ఆవేదనతో మసకబారిపోతుంది.ప్రకృతి ఇచ్చిన సంపద, మైనింగ్ ఇచ్చిన వనరులు,ప్రజలు ఇచ్చిన విశ్వాసం ఉన్నా యువతకు ఉపాధి మాత్రం కరువు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యం అని ప్రజలు భావిస్తున్నారు.రాజకీయ పార్టీ లు పత్రికా సమావేశాలు, సంక్షేమ పథకాల జాబితాలు,ఐటీ–ఇండస్ట్రీ ఊసులు.గాలి మాటేలె తప్పితే ఏలాంటి ప్రయోజనం లేదనీ ప్రజల భావన.అసలు నిజం ఏంటంటే జిల్లా అభివృద్ధి అన్నది కేవలం ఫోటోలు–ఫైళ్ళు, గ్రౌండ్‌పై పనిలేవు.మంచిర్యాల ప్రస్తుతం మూడు పెద్ద సమస్యల బారిన పడింది.పరిశ్రమలు రానివ్వని అధికార బర్ముడా ట్రైయాంగిల్,ఇండస్ట్రీ పెట్టాలనుకుంటే పెట్టుబడిదారులకు 12- 14 కౌంటర్లు తిప్పే వ్యవస్థ.రెవెన్యూ శాఖ ఒక నిబంధన ఇండస్ట్రీ శాఖ మరో షరతు మైనింగ్ మరో అడ్డంకి.పెట్టుబడిదారులు చివరకు ఒక మాటే చెప్తున్నారు:“మంచిర్యాలలో జిల్లాలో పెట్టుబడి పెడితే పని జరగడానికి కాదుపని ఆగిపోవడానికి.”అని గుసగుసలు పెట్టుకుంటున్నారు.

మంచిర్యాల రూరల్ డిసెంబర్11 (ప్రజాజ్యోతి)




6లో

# పాల్వాయి హరీష్ బాబు మీద కాగజ్నగర్ లోపోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన సూరన్న,

**చింతల మానేపల్లి:డిసెంబర్ 11,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ప్రజల సమస్యలపై పక్షణ ప్రశ్నించే గొంతుకలు సూరన్న, ప్రవీణ్, పాల్వాయి హరీష్ బాబూపై, విశ్వాసద్రోహం క్రింద చర్యలు తీసుకువాలని కాగజ్ నగర్పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలా దృష్ట్యా పాలకులను ప్రశ్నిస్తే కేసులా? ప్రజా స్వామ్యం లో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉన్నది రాజ్యాంగం అందరికీ సమాన హక్కు ఇచ్చింది, మీరు ఇచ్చిన మోసపూరితమైన హామీలు అమలు చేయడం చేతకావడం లేదు? పోడు భూముల పట్టాలు గిరిజనులకు గిరిజనేతరులకి ఇస్తాననని,మాలి సోదరులకు ఎస్టీ జాబితాలో,బెంగాలి సోదరులకు ఎస్సీ జాబితాలో అంటూ ,స్థానికులకు %హ్రావీ% లో ఉద్యోగాలు ఇస్తానని,సిర్పూర్ లో బస్టాండ్ నిర్మాణం అంటూ కాకమ్మ కబుర్లు చెప్పి ప్రజల్ని మోసం చేశావు. ఆదివాసులకు, 3 లక్షలతో స్లాబ్ కట్టిస్తామని, కొండపల్లి రైతులపై కేసులు ఎత్తివేస్తానని అనేక మోసపూరితమైన హామీలు ఇచ్చి నేడు మొహం చాటుతున్నారు, సిర్పూర్ నియోజకవర్గంన్నీ ఏకంగా అసెంబ్లీ సాక్షిగా మహారాష్ట్రలో కలపాలని, తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తీశారు. కొండపల్లి లో మాట్లాడుతూ హామీలు నెరవేర్చకుంటే తాను పాల్వాయి పురుషోత్తం కొడుకునే కాదని మాట్లాడినారు.

# ఖానాపూర్ మండల ఎన్నికల బరిలో గెలిచిన20మంది సర్పంచ్ విజేతలు

**మండలంలో 25 పంచాయతీలు ఉండగా 5 ఇదివరకే ఏకగ్రీవమయ్యారు**

**ఖానాపూర్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో 25 మంది సర్పంచులు ఉండగా ఇటీవల 5ఏకగ్రీవం కాక తొలి విడత గురువారం జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల లెక్కింపులో 20 మంది సర్పంచులు విజేతలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు కొత్తపేట సర్పంచ్ గా సిద్ధపల్లవి,చందు నాయక్ తండ గుగులావత్ హేమ్ల, తర్లపాడు పోలంపల్లి సచిన్, సత్తనపల్లి సిర్ల విజయ్ ఆనంద్,సేవా నాయక్ తండ బుక్య స్రవంతి, పాత ఎల్లాపూర్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి, బీర్ నంది నవీన్ యాదవ్, ఎర్వ చింతల్ బండారి పుష్ప,గోడలపంపు పంబాల నాగవ్వ,బావాపూర్ (కె) మైస రాజేష్,దిలావర్పూర్ చింతల మల్లేష్ బాదనకుర్తి పార్షపు రోహిత శ్రీనివాస్, ఇక్బాల్ పూర్ రెడ్డి లక్ష్మి, సింగపూర్ అనుగుణ లత రాజురా చెగంటి మల్లేష్ యాదవ్ బావాపూర్ (ఆర్ )భాష మంగమ్మ రంగ పేట పెట్టం రాధా, గోసంపల్లి కొక్కుల శేఖర్ సూర్జా పూర్ బక్క శెట్టి వెంకట రాములు, ఆద్యాంతం ఉత్కంఠగా సాగిన చివరి లెక్కింపు మస్కాపూర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్ సతీమణి దొనికని లక్ష్మి గెలుపొందారు లెక్కింపు కేంద్రలలో ఎలాంటి అలజడు లేకుండా శాంతియుతంగా జరగడంతో జిల్లా అధికారులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు

# విజయోత్సవ ర్యాలీలు నిర్వ హించిన గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు, అనుచరులు, భర్త పై కేసులు

**30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘన, 223 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు**

**నిబంధనల అతిక్రమించిన వారి పై చర్యలు**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఇలాంటి అనుమతులు లేకుం డా గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో గెలుపొందిన వారు ర్యాలీ లు, విజయోత్సవాలు నిర్వ హించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఉట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అ భ్యర్థి భర్త ముచ్చినేని భూమ న్న, ఆయన అనుచరులు కోమటిరెడ్డి మల్లారెడ్డి, ఇచ్చోడ మండలం నవేగాం పంచాయ తీ సర్పంచ్ అభ్యర్థి ముండే పాండురంగ్, ఆయన అనుచ రులపై కేసులు నమోదు చేసి నట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆరు మండలా లలో జరుగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎ న్నికలలో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ రాదని ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలి పారు. కౌంటింగ్ ప్రక్రియలో విజే తలుగా నిలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలనుని ర్వహించిన కారణంగా దంతన్ పల్లి, ఉట్నూర్ మండలం సర్పంచ్ అభ్యర్థి భర్త ముచ్చినేని భూమన్న, అనుచరులు కోమ టిరెడ్డి మల్లారెడ్డి మరికొందరు పై, నవేగాం ఇచ్చోడ మండ లానికి చెందిన గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి ముండే పాం డు రంగ్ ఆయన అనుచరులు 20 మంది పై 30 పోలీస్ ఆక్ట్ ఉల్లంఘన, 223 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మరి ఎ వరైనా జిల్లాలోనీ ఆరు మండ లాలలోని బంధనలకు విరు ద్ధంగా ర్యాలీలను నిర్వహిం చిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని హెచ్చరిం చారు. విజయాల అనంతరం టపాకాయలను వెలిగించరాద ని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు చేయ డం నిషేధం విధించిందని, గెలు పొందిన అభ్యర్థులు అనంత రం సంబంధిత అధికారుల వ ద్ద సరైన నిర్దేశిత రోజున అను మతులు తీసుకొని రాలీలను నిర్వహించవచ్చని తెలిపారు.

# సిరికొండ మండలంలో ప్రశాం తంగా సర్పంచ్ ఎన్నికల పోలింగ్ 86 శాతం నమోదు



**సిరికొండ, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భా గంగా పల్లెపోరు పంచాయతీ మొదటి విడత ప్రశాంతంగా జరిగాయి. మండలం లో ఉన్న 11 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు గట్టి పోలీసు బందో బస్తు మధ్య ఎన్నికలు జరిగా యి మండలం లో ఇదివరకు ఏడు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు జరగగా గు రువారం మిగిలిన 11 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరి గాయి. పోలింగ్ అన్ని కేంద్రాల్లో ప్రశాంత సాగింది. మండలం లో మొత్తం 86.77 శాతం న మోదైంది. మధ్యాహ్నం నుండి పోలింగ్ ఓట్లు లెక్కింపు (కౌం టింగ్) ప్రారంభించారు. ఈ ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరి తంగా సాగింది. ముందుగా వార్డు సభ్యుల ఓట్లు లెక్కింపు జరిపారు. అనంతరం గెలుచుకున్న వార్డు మెంబర్లను ప్రక టించారు. అనంతరం సర్పంచ్ ఓట్లు లెక్కింపు జరిపారు. స ర్పంచ్ ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగింది.సిరికొండ మండలంలో జరిగిన 11గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికైన గ్రామ ప్రథమ పౌరుల వివరాలు ఇలా ఉన్నాయి. సిరి కొండ మేజర్ గ్రామ పంచాయ తీ సర్పంచ్ గా బొడ్డు దత్తాత్రి తన సమీప ప్రత్యర్థి మాజీ స ర్పంచ్ ఓరుగంటి పెంటన్న పై అఖండ విజయం సాధించారు. రాంపూర్ (బి) గ్రామ పంచాయ తీ సర్పంచ్ గా పవార్ ప్రవీణ్, పొన్న గ్రామ పంచాయతీ స ర్పంచ్ గా మాజీ ఎంపీ టిసి సభ్యులు సూర్యకాంత్, సుంకి డి సర్పంచ్ గా రాథోడ్ గణప తి, లచ్చింపూర్ (బి) సర్పంచ్ గా కుంరం దీపక్, పోచంపల్లి సర్పంచ్ గా పిట్ల విజయ్ కు మార్, కొండాపూర్ సర్పంచ్ గా పట్టేపు లక్ష్మణ్,ఫకీర్ నాయక్ తండా రాథోడ్ సరోజ, ధర్మ సా గర్ సర్పంచ్ గా జాదవ్ దినేష్, సోన్ పల్లి సర్పంచ్ గా గాయిక్ వాడ్ లక్ష్మి కాంత్, వాయిపేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రాము లు విజయం సాధించా రు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పుష్ప ఆధ్వర్యంలో గట్టి పోలీసు బం దోభస్తును ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తు ఏర్పాట్ల ను ఇచ్చోడ సిఐ పర్యవేక్షించారు.

### సుంకిడి గ్రామ పంచాయతీని సందర్శించిన కలెక్టర్

గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా జిల్లా కలెక్టర్ రాజశ్రీ షాప్ గురువారం సిరి కొండ మండలంలోని పలు గ్రా మం పంచాయతీలను సంద ర్శించి ఎన్నికలను పరిశీలించారు. మండలం లోని సుంకిడి పోలింగ్ స్టే షన్ ను జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా సందర్శించి ఓటిం గ్ సరళిని పరిశీలించారు.



# ఎన్నికల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**నిర్మల్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఓటర్లు, పోలైన ఓట్లు, అందులో చెల్లిన ఓట్లు, చెల్లని ఓట్లు, నోటా ఓట్ల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ మొత్తాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మొదటి విడత గ్రామపంచా యతీ ఎన్నికల పోలింగ్ కేంద్రా లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**జిల్లాలో ఆరు మండలాలలో జరిగిన గ్రామపంచాయతీ ఎ న్నికలు**

**166 గ్రామపంచాయతీలలో 938 సిబ్బందితో పటిష్ట బందో బస్తు ప్రక్రియ**

**ఎన్నిక అనంతరం విజయోత్స వ ర్యాలీలు నిర్వహించరాదు**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్ని కలను జిల్లా ఎస్పీ అఖిల్ మ హజాన్ పరిశీలించారు. ఇచ్చో డ, సిరికొండ, ఉట్నూర్, ఇంద్ర వెల్లి, గాదిగూడ, నార్నూర్ ఆ రు మండలాలలో మొదటి వి డత గ్రామపంచాయతీ ఎన్నిక లు జరిగిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పరిశీలించారు. ఆరు మండలాలలో ప్రత్యేకంగా డి ఎస్పి స్థాయి అధికారులను ని యమించి ఎన్నికలను పర్యవే క్షించారు. ప్రతి మండలంలోని ప్రతి పోలింగ్ స్టేషన్ లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయ డం జరిగిందని, ముఖ్యంగా స మస్యాత్మక ప్రాంతాలలో స్పెష ల్ పార్టీ బలగాలచే బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. విజయోత్స వ ర్యాలీలు నిర్వహించకూడ దని తదుపరి సంబంధిత అధి కారుల అనుమతుల మేరకు నిర్దేశించిన రోజున టపాకాయలు లేకుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు.



# వెబ్ క్యాస్టింగ్ ద్వారా సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల పరిశీ లన



జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల పరి స్థితిని వెబ్ క్యాస్టింగ్ ద్వారా ప రిశీలించినట్టు జిల్లా కలెక్టర్ రా జర్షి షా తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వె బ్ క్యాస్టింగ్ మానిటరింగ్ వ్యవ స్థను పరిశీలిస్తూ ఆయన అధి కారులు తీసుకుంటున్న చర్యల ను సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యే క దృష్టితో పర్యవేక్షణ కొనసా గుతోందని, ఎటువంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా మొత్తం పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సమగ్రంగా సాగేందుకు నిరంతర మానిట రింగ్ అవసరం అని అన్నారు. వెబ్ క్యాస్టింగ్ సహాయంతో ఏ దైనా అంతరాయం, సాంకేతిక సమస్యలు, లేదా అసాధారణ కదలికలు గమనించిన వెంటనే ఫీల్డ్ స్థాయి అధికారులను అప్ర మత్తం చేసి తక్షణ చర్యలు తీ సుకునేలా సూచించినట్టు వెల్ల డించారు. అధికారులు కేంద్రా ల వారీగా అందుతున్న వీడి యో ఫీడ్‌ను పరిశీలించి అవస రమైన చర్యలను చర్చించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పంచాయ తీ అధికారి రమేష్, ఈడియం రవి, వెబ్ క్యాస్టింగ్ ఆపరేటర్లు, సాంకేతిక బృందాలు పాల్గొ న్నారు.

# మేజర్ ఇచ్చోడ గ్రామ పంచా యతీ సర్పంచ్ గా జల్లై జాకు


- హెూరాహెూరీగా జరిగిన ఇచ్చోడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎ న్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజ యం
- ఇచ్చోడలో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**ఇచ్చోడ, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మేజర్ గ్రామపంచా యతీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. హెూరా హెూరీగా జ రిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పా ర్టీ బలపరిచిన అభ్యర్థి జల్లై జా కు విజయం సాధించారు. ఇ చ్చోడ మేజర్ గ్రామపంచా య తీకి ఆరుగురు అభ్యర్థులు రం గంలో ఉండగా రెండవ స్థానం లో (మాజీ ఎంపిటిసి సభ్యుడు మాజీ సర్పంచ్) దేవానంద్ ఉం డగా మొదటి స్థానంలో కాంగ్రె స్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జ లై జాకు కేవలం 40 ఓట్ల తేడా తో విజయం సాధించారు. రా త్రి పదిన్నర గంటలకు ప్రాంతం లో ఏ ఎన్నికకు ఫలితం వెలువ డింది. ఈ ఓట్ల లెక్కింపును జి ల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ని ర్వహించారు. మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల నే పథ్యంలో ఇచ్చోడ మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కిం పు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రా జర్షి షా, ఎస్పీ అఖిల్ మహా జ న్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు హాలులో ఏర్పాట్లు, భద్రతా చ ర్యలు, టేబుళ్ల వారీగా జరుగు తున్న లెక్కింపు విధానాన్ని వా రు పరిశీలించి అధికారులు, సి బ్బందికి అవసరమైన సూచన లు చేశారు. పరిశీలనలో ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, అభ్య ర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచిగా లోక శిరీష్ రెడ్డి ఇచ్చోడ మేజర్ గ్రామపంచా యతీ ఉప సర్పంచిగా లోక శీరీ స్ రెడ్డి ఎన్నికయ్యారు. లోక శిరీష్ రెడ్డి 15వ వార్డు సభ్య లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. మిగతా వార్డు సభ్యులంద రు శీరీష్ రెడ్డి ని ఉపసర్పంచ్ గాని ఎన్నుకున్నారు. ఇచ్చోడ మేజర్ గ్రామపంచా యతీ వార్డు సభ్యులుగా గెలు పొందినవారు వీరే ఇచ్చోడ మేజర్ గ్రామ పంచా యతీ వివిధ వార్డులలో గెలు పొందిన వార్డ్ సభ్యులు 1.వ వార్డు సభ్యులుగా పెరుమాం డ్ల అనసూయ,2. వ వార్డు సభ్యునిగా పెరుమాండ్ల స్వా మి 3. వ వార్డు కు భూమవ్వ : గణేష్ (సన్ షైన్ స్కూల్) 4.వ వార్డు కు శ్యామల (ఏకగ్రీవం) 5 వి వార్డుకు షై నాస్ బేగం (శ మ్ము)6వ వార్డుకు అంజుం (సా జీద్) 7 వ వార్డు అబ్దుల్ సబీర్ 8 వి వార్డు సభ్యులుగా రాథోడ్ శ్రీకాంత్, 9 వి వార్డు సభ్యులు గా జాదవ్ కృష్ణవేణి, 10 వ వా ర్డుకు కర్నాల భీముడు, 11 వ వార్డుకు ఊయికె కల్పన, 12 వ వార్డు కు జాదవ్ దూద్ రా మ్, 13 వి వార్డు శేఖర్ కొల్లూరి14 వి వార్డు సుమిత్ర,15 వ వా ర్డు లోక శిరీష్ రెడ్డి (ఏక గ్రీవం) 16వ వార్డు కు రాథోడ్ సంగీత లు ఎన్నికయ్యారు.






## తొలిసారి గా ఓటు హక్కును విని యోగించుకున్న బీటెక్ విద్యార్థి గోలి శరత్ చంద్ర



**లక్ష్మణ చాంద, డిసెంబర్ 11(ప్రజా జ్యోతి) :** మొదటి విడత ఎన్నికలలో మునుపెల్లి గ్రామనివాసి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలి గంగాధర్ కుమారుడు గోలి శరత్ చంద్ర బీటెక్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థి, గురువారం రోజున ముని పెల్లి గ్రామంలో మొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచంలోనే చాలా గొప్పది. పేద, ధనిక, లింగ బేధాలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశం ఉండటం రాజకీయ స్వేచ్ఛకు ప్రభల సాక్ష్యం. మన పాలకులను మనమే ఎన్నుకునే అవకాశం ఉండడంతో ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతిరూపం. స్వేచ్ఛాయుత వాతావరణం లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం రాజ్యాంగ గొప్పదనం.

# నూతన సర్పంచ్‌ను సన్మానిం చిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్

**తలమద్రి సర్పంచ్ గా చిక్రం శ కుంతలా గాంగధర్ విజయం**



**ఇచ్చోడ, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఇచ్చొడ మండలంలోని తల మద్రి గ్రామ సర్పంచ్ గా చిక్రం శకుంతల గంగాధర్ 40 ఓట్ల మెజారితో ఘన విజయం సా దించారు. అనంతరం వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ గా దా సరి అనసూయ భోజన్నలను ఎంపిక చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నా రు. అనంతరం ఎమ్మెల్యే అని ల్ జాదవ్ వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజల నమ్మకం నిలబెట్టాలని, ప్రజలు ఇంకా కేసీఆర్ ని కోరుకుంటు న్నారని, దానికి ఫలితమే తల మద్రి విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికలో లక్ష్మణ చాంద మండలంలో గెలుపొందిన సర్పంచులు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** మండలంలో గురువారం రోజున జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో 18 గ్రామ పంచాయతీలలో ఎన్నికైన సర్పంచుల వివరాలు ఓస కవిత రాజు (లక్ష్మణ చాంద) పసుపుల నరేష్ (వడ్యాల్) సంఘం రాజ్యలక్ష్మి, వెంకటరాజు, (కనకాపూర్) పడిగల లక్ష్మీ అంజయ్య,(బాబా పూర్) బొమ్మన గిరిజ, రవి (తిరుపెల్లి) చింతకింది ముఖేష్,(పొట్టపల్లి)(కే) ముద్దం మోహన్ రెడ్డి(న్యూ కంజర్) బుర్కముత్యం(ధర్మారం) కోరిపల్లి సునీత, నరహరి(ముని పెల్లి) ఓడ్నాల వెంకట్(చింతల్ చాంద) ఐట్ల లక్ష్మీ సుదర్శన్(చామనపల్లి) తిప్పని రాజేశ్వర్(పీచర) రేణి మల్లేష్(నర్సాపూర్, డబ్ల్యు) బూసి ముత్యం(రాచాపూర్) అబ్బడి పుష్ప(పారుపల్లి) ఉడుత స్వప్న, భీమేష్ (మల్లాపూర్)మూడవత్ రాజేష్ (వడ్యాల్ తండా) (ఏకగ్రీవం) కాగా అన్ని గ్రామ పంచాయతీల ఉపసర్పంచులను, వార్డు మెంబర్లు ఎన్నుకున్నారు.



రాయిగూడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావుని సన్మానించిన రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి

**సిరికొండ, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని రా యిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పెందూర్ లక్ష్మణ్ రావు ని గ్రామస్తులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దుర్గ నగర్ కాలనీ లో రాష్ట్ర ఎ స్సి,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి నివాసంలో మ ర్యాద పూర్వకంగా పెందూర్ ల క్ష్మణ్ రావు, గ్రామస్తులు కలిశా రు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు ను, గ్రామస్తులను శాలువ కప్పి ఘ నంగా సన్మానించి తన సొంత గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మాజీ సర్పంచ్ జు గ్నక్ కృష్ణ, గ్రామ పటేల్ పంద్రం హన్మంత్ రావు, సిడం మదన్, మహాజన్, జంగు బాపు, ఆత్రం హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**సారంగాపూర్, డిసెంబర్ 11, ప్రజా జ్యోతి:** మండలం లోని చించోలి(బి) గ్రామానికి చెందిన దేవత రాజేందర్(30)బుధవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజేందర్ బుధవారం రాత్రి పని అవసర నిమిత్తం టి.ఎస్ 18 సి 4891 నెంబర్ గల ద్విచక్రవాహన పై ధనిగ్రామానికి వెళ్లి స్వగ్రానికి తిరిగి వస్తుండగా ధని శిబిరంలో మూల మలుపు వద్ద అడవి పంది అడ్డురాగ ప్రమాదం జరిగింది. వాహనం పైనుండి కింద పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికు చూసి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే గాయపడ్డ వ్యక్తిని కారులో నిర్మల్ జిల్లా ఆసుపత్రికి తరలించగా గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడు ఆర్మూర్ లో రైల్వేస్ లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు.మృతునికి భార్య రంజిత,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుని తండ్రి ప్రేమసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్న అడెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు సాయన్న




**సారంగాపూర్, డిసెంబర్ 11,ప్రజా జ్యోతి :** అడెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న దండు సాయన్న (బ్యాట్) గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.గ్రామ అభివృద్ధి లక్ష్యమని గ్రామ ప్రజల సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. కులమత బేధాలు లేకుండా ఐక్యత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రేమించడమే తప్ప ద్వేషించడం తెలియని నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆర్ఎంపీ డాక్టర్ వృత్తిలో నేను అనేకమంది నిరుపేద కుటుంబాలకు సేవ చేశానని ఇప్పుడు నేను మీ ముందుకు వచ్చానని భారీ మెజారిటీ తో గెలిపించలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# సిసిఐ సాధనకై మళ్లీ ఢిల్లీ మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 11,( ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి జోగు రామన్న ఓట్ల కోసం ఎన్నికల్లో స్థానిక ఎ మ్మెల్యే సంవత్సరానికి 5000 ఉద్యోగాలు. ప్రస్తుతం ఎన్ని భ ర్తీ చేశారుతేల్చాలి. కేంద్ర మం త్రి హామీని గుర్తుచేస్తూ సీసీఐ పునర్ ప్రారంభం దిశగా జనవ రిలో మళ్లీ ఢిల్లీ పర్యటన ఉం డే కోసం ఎస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, యువతలో నైపుణ్యాలను పెంచేలా ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కోవ రవి నేతృత్వంలో బీజేపీ పార్టీకి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరగా... వారికి గులాబి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ మేరకు మాజీమంత్రి జోగురామన్న మాట్లాడుతూ... బి ఆర్ఎస్ ప్రభుత్వంలో యువతకు ఉపాధి కల్పించే దిశగా ఐటి పరిశ్రమతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇంజనీరింగ్ కాలేజ్ తో పాటు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, రేణుక సిమెంట్, ఇంజనీరింగ్ కాలేజ్ పై స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు దృష్టి సారించకపోవడం యువత భవిష్యత్తును అంధకారం చేయడమే అవుతుందన్నారు. యువకులు పట్టాలు పొంది వేలాది సంఖ్యలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వారిలో నైపుణ్యాల ను పెంచే దిశగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. %ఎఱఱ% పునః ప్రారంభం విషయమై జనవరిలో ఢిల్లీ కి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తామని పేర్కొన్నారు. యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. తమ వంతుగా జోగు ఫౌండేషన్ ద్వార నైపుణ్య శిక్షణను అందించే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. యువకులు స్వంత కాళ్ళపై నిలబడేలా వారికి తగు శిక్షణను అందిస్తే సత్ఫలితాలు సాధిస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లో విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లో విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కోరారు. పార్లమెంటులో జరిగిన సమావేశంలో గురువారం ఎంపీ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో ఎస్సి , ఎస్టి పిల్లల విద్యా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఏ అనేది విద్య హక్కు అని, అమలులో ప్రస్తుతం వెలవెలబో తున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు, కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా, పెద్దపల్లి తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదని, చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలిపారు. నవోదయ, ఎకలవ్య, కేంద్రియ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ, పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని మండిపడ్డారు. ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, ధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం ఆమోదించాలన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్, ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణ అని, విద్య దేశంలో అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి. విద్యతోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం మారిందని, అదే అవకాశం పెద్దపల్లి లో నీ ప్రతి ఎస్సి, ఎస్టి పిల్లలకు కూడా దక్కాలని ఎంపీ అన్నారు. తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తు , ఇది తన బాధ్యత, పోరాటం, టం వాగ్దానం అన్నారు .

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో మనోవికాస్ స్కూల్ విద్యార్థుల ఆటల పోటీలు.

**మందమర్రి, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో, డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మనోవికాస్ స్కూల్ విద్యార్థులు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు డిసెంబర్ 11, 2025న ప్రధానోత్సవ కార్యక్రమంలో పంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ, హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఇలాంటి పిల్లలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఇక్కడ ఉపాధ్యాయులు పిల్లలకు ఎంత శ్రద్ధతో పాఠాలు, శిక్షణలు ఇస్తున్నారు, అది ప్రశంసనీయం,అని అభిప్రాయపడ్డారు. అయితే, దివ్యాంగులలో ప్రత్యేకమైన శక్తులు దాగి ఉండొచ్చని, వాటిని వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎన్. రాధాకృష్ణ, సూచించారు. అలాగే, మనోవికాస్ స్కూల్ విద్యార్థులకు సింగరేణి ఉద్యోగులు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం తర్వాత, మనోవికాస్ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని మర్చిపోలేని రీతిలో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి.వి. రమణ, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, సీనియర్ పిఓ శంకర్, టి. సురేఖ(మనోవికాస్ స్పెషల్ స్కూల్ ఇంచార్జ్), శ్రీ టి. రాజలింగు (పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి), తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం దివ్యాంగుల విద్య, ప్రోత్సాహం,సమాజంలో సమానత్వాన్ని పరిగణలోకి తీసుకున్న ఒక విశేష సందర్భంగా నిలిచింది.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :**2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారన్నారు.



మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవం కోసం మందమర్రి ఏరియాలో భవ్య ఏర్పాట్లు

**డిసెంబర్ 23 వేడుకలపై జీఎం రాధాకృష్ణ సమీక్ష**

**మందమర్రి, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి)::** డిసెంబర్ 23, 2025న జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకలను భవ్యంగా నిర్వహించేందుకు మందమర్రి ఏరియాలో ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి హైస్కూల్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన వివిధ స్టాల్స్‌తో పాటు భోజన స్టాల్స్,ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే ప్రాంతీయ ప్రజలు కలసి ఈ వేడుకలను విజయవంతం చేయాలని



రాధాకృష్ణ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎస్ ఓ టు జీఎం జి ఎల్ ప్రసాద్, ఏరియా ఈ అండ్ ఎం భగవతి,జ ఎస్ కె ఏజెంట్ ఖాదిర్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం ఐడి కిరణ్ కుమార్, డివైసీఎంఓ ఏరియా హాస్పిటల్ మధు కుమార్, సివిల్ ఎస్సీ శ్రీధర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి వెంకట్ రెడ్డితో పాటు మిగతా ఉన్నతాధికారులు, గని మేనేజర్లు,సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే ను కలిసిన మంత్రి ,ఎంపి





**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పటు , రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణలు కూడా మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వమంచే అమలు చేస్తున్న పథకాలు, భవిష్యత్ అభివృద్ధి దిశలో ప్రణాళికలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. తెలంగాణ ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఖర్గే అభినందిస్తూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల అంచనాలను నిలబెట్టే పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలన కొనసాగిస్తూ తెలంగాణను దేశంలో ఒక మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దాలని ఖర్గే మార్గదర్శకాలు అందించారు.

# కారు కంచుకోట బద్దలు

**ఇచ్చోడ, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్లుగా బిఆర్ఎస్ కంచు కోటగా ఉన్న ఇచ్చోడ మండ లం ముక్రా( కె) గ్రామ పంచా యతీ పై కాషాయ జెండా ఎగర వేసింది. హోరాహోరిగా సాగిన పోరులో సర్పంచ్ గా బిజెపి మద్దతు దారు జైపాల్ ఘన వి జయం సాధించి సత్తా చాటా రు. అదేవిదంగా వార్డు స్థానా లోనూ జోరు కొనసాగించిన బిజెపి ఉపసర్పంచ్ స్థానం కై వసం చేసుకుంది. ఉపసర్పంచ్ గా పవార్ బాలాజీ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూ తన పాలక వర్గాన్ని గ్రామస్తు లు శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## విజయోత్సవ ర్యాలీలు నిర్వ హించిన నర్సాపూర్ గ్రామ గెలుపొందిన ఉప సర్పంచ్ అభ్యర్థి, అనుచరుల పై కేసు నమోదు

**30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘన, 223 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు**

**నిబంధనల అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు**

**ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామంలో ఉపసర్పంచ్ కార్తీక్ ముండె గెలిచిన సందర్భంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చిన అనుచరులపై కేసు నమోదు ఇచ్చోడ ఎస్హెచ్ఓ సీఐ బండారి రాజు**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచా యతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యా లీలో నిర్వహించరాదని ఇచ్చో డ ఎస్హెచ్ఓ సీఐ బండారి రాజు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ త దుపరి విజేతలుగా నిలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యా లీలను నిర్వహించిన కారణం గా నర్సాపూర్ గ్రామం ఇచ్చోడ మండలానికి చెందిన గెలుపొం దిన ఉప సర్పంచ్ అభ్యర్థి ముండే కార్తీక్,గుండె సాయి హరి, ముస్లె కేర్బా, సిదాం జం గు, జుగ్నాక్ కృష్ణ, ఇంకా 20 మంది పై 30 పోలీస్ ఆక్ట్ ఉల్లం ఘన, 223 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. మరి ఎవరై నా ఇచ్చోడ మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా ర్యా లీలను నిర్వహించిన వారిపై కేసులను నమోదు చేయబడ తాయని హెచ్చరించారు. విజ యాల అనంతరం టపాకాయ లను వెలిగించరాదని తెలిపా రు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు చేయడం నిషే ధం. గెలుపొందిన అభ్యర్థులు అనంతరం సంబంధిత అధి కారుల వద్ద సరైన నిర్దేశిత రోజున అనుమతులు తీసు కొని రాలీలను నిర్వహిం చవ చ్చని తెలిపారు.

## సింగరేణి సంఘాల వైఫల్యంతో మెడికల్ బోర్డు నిలిచింది: రియాజ్ హైమద్.

**మందమర్రి, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ నూతన గనులు ప్రారంభించడంలో యాజమాన్యం అలసత్వం ప్రదర్శించడం, పది నెలలుగా మెడికల్ ఇన్వాలిడేషన్ నిలిచిపోవడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యమేనని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రియాజ్ హైమద్ విమర్శించారు.మందమర్రి ఏరియాలో యువ కార్మికులు హెచ్ఎంఎస్‌లో చేరిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా కొత్త గని ప్రారంభించకపోవడం, భూగర్భ గనుల మూసివేత వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రాంతీయ వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు సైతం ఉద్యోగులపై ఆధారపడే పరిస్థితి ఉండడంతో గనుల తగ్గింపు పెద్ద సమస్యగా మారుతోంది.భూగర్భ గనులను మూసి ఓపెన్ కాస్ట్‌లుగా మార్చడం సింగరేణి భవిష్యత్తుకు ప్రమాదమని తెలిపారు.ఓపెన్ కాస్ట్‌ల వల్ల వ్యవసాయం దెబ్బతింటోందని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రైవేటు కార్మికులను కొనసాగిస్తున్న యాజమాన్యం కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతోందని అన్నారు.గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిస్తున్నందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రియాజ్ హైమద్ డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం యువ కార్మికులు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిప్పారపు సారయ్య, పార్వతి రాజిరెడ్డి, జే. శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు, యువ కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 11 ప్రజా జ్యోతి:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కరువు!యువత జీవితం అంధకారం!



కనీసం 70% స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఉన్న నియమం కాంట్రాక్టర్ల వద్ద మాత్రం "పేపర్ రూల్" మాత్రమే.బయట జిల్లాల కార్మికులు,బయట రాష్ట్రాల వర్కర్లు,స్థానికులకు 'రేపు రండి తర్వాత వేద్దాం' అన్న పద్ధతి.ఇదంతా ఎవరి కళ్ల ముందే జరుగుతోంది?ప్రభుత్వం, అధికార యంత్రాంగం,ప్రజాప్రతినిధులుఎదుటే కదా అని యువత భావిస్తున్నారు.

**౦ మైనింగ్కుభూమి పాయె**

వందల కుటుంబాలు భూములు ఇచ్చినా లేఖలు, ఫైళ్ళు, మీటింగ్‌లు తప్ప నిజమైన ఉద్యోగ నియామకం జరగలేదు.

భూమి ఇచ్చిన కుటుంబాలు నేడు హైదరాబాద్ నిర్మాణ స్థలాల్లో పని చేసే పరిస్థితి..

**ఇది అభివృద్ధి?**

లేక ప్రభుత్వ వైఫల్యం?నిరుద్యోగుల నిద్రహరణ చదువు ఉన్నా ఉద్యోగం సున్నా.డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంటర్ ఏ చదువు చదివినా ముగింపు ఒకటే."ఏదైనా పని ఉందా?"జిల్లాలో క్యాంపస్ ఇంటర్వ్యూలు అసలు లేవు.స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు అడపాదడప,ప్రైవేట్ రంగం ఉద్యోగాలు దాదాపు లేకుండాపోయాయి.ప్రభుత్వ ఉద్యోగాలు ఎవరికో ఒకరికి,యువత ఒక్క మాట చెబుతోంది. "ఇక్కడ భవిష్యత్తు కనబడట్లేదు "వలసే మార్గం."

**మాటల్లో అభివృద్ధి పనుల్లో నిలిచిపోయిన జిల్లానే!**

ప్రతిసారి అధికారం మారినపుడు భారీ పరిశ్రమలు,ఉపాధి సృష్టి,పెట్టుబడి రాబెట్టే ప్రాజెక్టులు,అన్నీ ఎగిరే బాణాల్లా ప్రకటిస్తారు.కానీ అవి నేలమీద పడేలోపే హెూదా, స్లిప్పర్లు, ఫైల్స్ అన్నీ దారి మరచిపోతాయి. డీఎంఎఫ్టీ నిధులు వేల కోట్లలో ఉన్నా ప్రజలు అడిగేది సింపుల్ "ఉద్యోగాలు ఎక్కడ?"ప్రభుత్వం సమాధానం కూడా సింపుల్ "త్వరలో."కానీ ఆ "త్వరలో" సంవత్సరాలుగా రాలేదు.అయితే పరిష్కారం ఏమిటి? ప్రభుత్వం ఇప్పుడే చేయాల్సిన తప్పనిసరి చర్యలు కావాలి.మంచిర్యాలను ప్రత్యేక పరిశ్రమల జోన్‌గా ప్రకటించడం.రెండు సంవత్సరాల్లో కనీసం 25%-%40 చిన్న/మధ్య పరిశ్రమలు వచ్చేటట్లు రోడ్మాప్. స్థానిక రిజర్వేషన్‌కు లీగల్ చట్టం.ఉల్లంఘించిన కంపెనీలకు భారీ జరిమానాలు కాంట్రాక్టర్లకు లైసెన్స్ రద్దు వరకూ. డీఎంఎఫ్టీ నిధులతో 3,000 పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్కిల్-హబ్‌లు, మైనింగ్ సేఫ్టీ ట్రైనింగ్ సెంటర్లు, మహిళా యూనిట్లు, చిన్న పరిశ్రమల క్లస్టర్లుఇవన్నీ వెంటనే ప్రారంభించాలి.మైనింగ్ కంపెనీలపై పూర్తి బాధ్యతా ఆడిట్భూమి ఇచ్చిన కుటుంబాలకు అత్యవసర నియామకాల జాబితాప్రతి మూడు నెలలకు పబ్లిక్ రిపోర్ట్.స్టార్టప్-టెక్-అగ్రి వాల్యూ చైన్ యూనిట్ల ప్రమోషన్ యువతకు మైగ్రేషన్ కాకుండా, స్థానికంగా ఉద్యోగాలు ఏర్పడాలి. జిల్లాకు యువత నుంచి వస్తున్న కఠిన ప్రశ్న? "మా జీవితం ఎప్పుడు మారుతుంది?" ప్రభుత్వం గణాంకాలు చూపుతుంది%%కానీ యువత చూసేది మాత్రం తమ చేతుల్లోని ఖాళీ జీవన పథకం.మంచిర్యాల నిలబడి ఉన్నది ఉపాధి సంక్షోభం అంచునుఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే, ఈ జిల్లా గతంలో ఏం కోల్పోయిందో కాక%% భవిష్యత్తునే పూర్తిగా కోల్పోతుందనీ నిపుణులు భావన.



# దశాబ్దాల పాటు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు ప్రణబ్ ముఖర్జీ

**భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి వేడుక**

**పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎం పి గడ్డం వంశీకృష్ణలు**

**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** దశాబ్దాల పాటు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు ప్రణబ్ ముఖర్జీ అని దేశానికి చేసిన సేవలు అమూల్యం. వారి అచంచల నిబద్ధత, అనుభవం, ప్రజలపట్ల ప్రేమ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని చెన్నూర్ ఎమ్మెల్యే మరియు కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొనియాడారు .భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా గురువారం ప్రణయం ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పటు చెన్నూర్ ఎమ్మెల్యే మరియు కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీకృష్ణ లు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా, మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, డా. మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, తదితరులు కూడా పాల్గొన్నారు

# తొలి విడత వార్డ్ మెంబర్ల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థుల విజయం

**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా లో గురువారం జరిగిన తొలి విడత సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికల్లో లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల లో 1 వ వార్డు సి పి ఐ అభ్యర్థి సంతపూరి మధుకర్ విజయం సాధించారని ,అదేవిధంగా లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల లో 2 వ వార్డు సి పి ఐ అభ్యర్థి మూగల దేవేంద్ర - కిరణ్ విజయం సాధించారని , లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల లో 7 వార్డు లలో కూడా తమ పార్టీ అభ్యర్థుల ఘన విజయం సాధించినట్లు మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి మేకల దాసు మంచిర్యాల లో ఒక ప్రకటనలో తెలిపారు .గెలుపొందిన ఇద్దరికీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ , కార్యదర్శి మేకల దాసు లు అభినందనలు,శుభాకాం క్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించిన అక్కడి ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు .





## జైత్పూర్ సర్పంచ్‌గా కోలే జ్యోతి ఆధిక్య విజయం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జైత్పూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కోలే జ్యోతి ఘన విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్ల లెక్కింపు పూర్తవడంతో జ్యోతి 21 ఓట్ల తేడాతో విజేతగా నిలిచారు. ఆమెకు 305 ఓట్లు నమోదు కాగా, ఆమె ప్రత్యర్థి గుర్నులే రేణుక 284 ఓట్లు మాత్రమే పొందారు. ఉదయం ప్రారంభమైన లెక్కింపులో మొదటి రౌండ్ నుంచే కోలే జ్యోతి స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించారని ఎన్నికల అధికారులు తెలిపారు. చివరి రౌండ్ వరకు పోటీ హోరాహోరీగా సాగినప్పటికీ, జ్యోతి ఆధిక్యం నిలకడగా ఉండటంతో ఆమె విజయం ఖరారైంది. అధికారిక ప్రకటన వెంటనే గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. జ్యోతి విజయం నేపథ్యంలో గ్రామస్తులు భారీగా వీధుల్లోకి వచ్చి సంబరాలు జరుపుకున్నారు. మహిళలు హారతులు తీసి స్వాగతం పలికారు. యువత పటాకులు పేల్చి, డప్పులు కొడుతూ విజయోత్సాహాన్ని వ్యక్తపరిచారు. అనుచరులు జ్యోతి భవిష్యత్తు పట్ల నమ్మకం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కోలే జ్యోతి మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తాను. ప్రజలు నమ్మకం ఉంచి ఇచ్చిన ప్రతి ఓటు విలువ కాపాడుతాను" అని హామీ ఇచ్చారు. గ్రామంలో నీరు, రవాణా, రహదారులు, విద్య వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. జ్యోతి విజయం తో జైత్పూర్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.

## లక్ష్మీపూర్ సర్పంచ్‌గా కుమ్మరి చిన్ను విజయం

**ఆసిఫాబాద్ డిసెంబర్ 11, ప్రజా జ్యోతి:** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి చిన్ను సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. అనంతరం జరిగిన గ్రామపంచాయతీ సమావేశంలో వార్డు సభ్యులు ఏకగ్రీవంగా టాకర్రే శ్రీనివాస్‌ను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. విజయానంతరం మాట్లాడిన కుమ్మరి చిన్ను మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే బాధ్యత నాది. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాను" అని వెల్లడించారు. సర్పంచ్‌ఉపసర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యాక గ్రామంలో ఆనందం వ్యక్తమవుతూ, ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలిపుకున్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు విజయ ఢంకా మోగించాలి



**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** అంతర్జాతీయ స్థాయిలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు విజయ ఢంకా మోగించాలని సీఎండీ ఎన్.బలరామ్ కోరారు . జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ సాధించిన సింగరేణి రెస్క్యూ జట్ల కు అభినందనలు తెలిపారు . జాతీయస్థాయి రెస్క్యూ పోటీలలో పురుషుల టీం ఛాంపియన్ షిప్ తో పాటు మహిళల విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన సింగరేణి జట్లు ఈసారి మొత్తం 20 బహుమతులతో ఆల్ టైం రికార్డ్ సృష్టించారు . హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణి ప్రతిష్టను దేశ వ్యాప్తం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగ్పూర్ లో జరిగిన ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలలో పురుషుల జట్టు ఛాంపియన్ షిప్ తో పాటు మహిళల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి మొత్తం మీద 20 బహుమతులను కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ఇదే స్పూర్తితో త్వరలో జాంబియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు తమ సత్తా చాటాలని సీఎండీ ఎన్.బలరామ్ కూడా తన అభినందనలు తెలిపారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎండీ ఎన్.బలరా సింగరేణి రెస్క్యూ టీం జట్లతో మాట్లాడి అభినందనలు తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థ లో ఏర్పాటు చేసిన మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సింగరేణి రెస్క్యూ జట్లు సాధించిన విజయాలను వివరించారు. 54 వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి మెన్స్ టీం మొదటి బహుమతిని మరియు ఛాంపియన్షిప్ ను, మహిళా జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించిందని, ఇంకా పురుషుల జట్టు రెస్క్యూ రిలే లో థియరీలో, ఫస్ట్ ఎయిడ్ లో రెస్క్యూ అండ్ రికవరీలో ప్రథమ స్థానాన్ని సాధించిందని వివరించారు, సింగరేణి మహిళా జట్టు ఫస్ట్ ఎయిడ్ లో ప్రథమ స్థానాన్ని సాధించడంతోపాటు వివిధ విభాగాల్లో ఇతర బహుమతుల్ని సాధించిందని అలాగే ఉత్తమ రెస్క్యూవర్ గా సింగరేణికి చెందిన గాయత్రి చల్లా ప్రథమ బహుమతిని సాధించిందని ఉత్తమ కెప్టెన్ గా కృష్ణవేణి బహుమతిని అందుకున్నారని తెలిపారు. మొత్తం 36జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయని, వీటిలో సింగరేణి జట్టు మొత్తం మీద అత్యధికంగా 20 బహుమతులను సాధించటం చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. అలాగే బహుమతులు పొందిన అందరినీ ఆయన ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి.వెంకన్న, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ టి.శ్రీనివాస్ రెస్క్యూ జట్టు సభ్యులను అభినందించారు. అలాగే వారికి మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వర్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పాత మంచిర్యాలలో భక్తీ శ్రద్దలతో నాగుల మల్లిఖార్జున స్వామి పట్నాలు



దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఆచారం



**మంచిర్యాల ,11,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల పట్టణం లోని పాత మంచిర్యాలలో భక్తీ శ్రద్దలతో నాగుల మల్లిఖార్జున స్వామి పట్నాల ఉత్సవాన్ని భక్తీ శ్రద్దలతో నిన్న ,నేడు అనగా బుధ ,గురువారం నాడు నిర్వ్యహించారు . ఈ సందర్భంగా బోనాలతో మల్లిఖార్జున స్వామికి ప్రసాదాన్ని సమర్పించారు . ఈ వేడుకల్లో యాదవ కులానికి చెందిన 18 కుటుంబాల కు చెందిన పురుషులు, మహిళలు ,చిన్నా ,పెద్ద ,ముసలి అనే తేడా లేకుండా దాదాపు నలుగు వందలమంది కుటుంబాల కు చిందిన వారు పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు . డోలు వాయిస్తూ, డమరుకం మోగిస్తూ , నాగుల మల్లిఖార్జున స్వామి పేరున పాటలు పాడతూ,నైవేద్యాలతో పాటు పసుపు,కుంకుమలు చల్లుతూ పూజలని నిర్వహించారు . అందరు పసుపు బొట్టును ఆడ్ నామాలుగా ధరించి ,కుంకుమ బొట్టు ను పెట్టుకుని అందరు ఒక చోట చేరి నాగుల మల్లిఖార్జున స్వామిని కొలిచారు .ఈ సంథర్భంగా వారి కుల పెద్ద నాగుల మల్లిఖార్జున స్వామి ఉత్సవం ,పట్నాల గురించి వివరించారు .నలిగేటి వారి కుటుంబం గత కొన్ని దశాబ్దాలుగా వంశ పారం పర్యంగా నాగుల మల్లిఖార్జున స్వామి పట్నాలు వేసే కార్యక్రమము తాతల తండ్రుల నుంచి ఆన వాయితీగా వస్తున్న ఆచారం లో భాగంగా ఈ ఏడాది కూడా పట్నం ,బోనాలను సమర్పించామని తెలిపారు .డిసెంబర్ నెలలో వచ్చే షట్టి వారాల్లో మహా బ్రమ్హాండంగా గొల్లలలు ఈ కార్యక్రమాన్ని మొదలు పడతామని ,యాదవులైన నలిగేటి సహా కుటుంభ సభ్యులు అందరు ఇందులో పాల్గొంటారని తెలిపారు . మొన్న ఆదివారం లగ్గం పట్టదని ,నాగవెల్లి చేశామని ,ఇక్కడ నాగుల మల్లన్న దేవాలయాన్ని నిర్మించుకుని పండుగ చేసుకుంటున్నామని తెలిపారు .నలిగేటి వంశానికి చెందిన ఒదయ్య ,ఐలయ్య ,మలేష్, గంగయ్య ,కొమురయ్య ,నాగమల్లు, ఎల్లయ్య కుటుంబాలవారు ఇందులో పాల్గొన్నారు .మల్లిఖార్జున స్వామి శ్రీశైలం నుంచి యాదవుల ఇంటికి ఇల్లరికం వచ్చారని , గొర్ల మందు కాసారని, కేతమ్మను లగ్గం చేసుకున్నాని , గొర్లను కాసినందున గొల్లలకు ఆరాధ్య దైవం అయ్యాడని , గొల్ల కుర్మలకు అండగా ఉంటూ ,అందరిని కాపాడుతున్నదని , మనస్సులో ఉన్న కోర్కెలను తీరుస్తున్న మా కుల దైవమని తెలిపారు .ఈ ష ట్టి వారల లో ఒక పొద్దు ఉంది మనస్సును ఆ దేవుని మీదనే ఉంచి పూజలు చేస్తామని తెలిపారు . ప్రతి మూడు ఏళ్లకు ఒకసారి పెద్ద పండుగలాగా చేస్తుకుంటామని , మల్లన్న కళ్యాణం కూడా చేస్తామని ఒగ్గు కథలు ఉంటాయని , పూజల అఖలి రోజు గోదావరి నదికి వెళ్లి అక్కడ కూడా స్వామికి పతనాలు వేసి మొక్కులు చెల్లించు కుంటామని తెలిపారు.